# టీడీఎఫ్ మద్దత్తుతో గ్రామీణ మహిళకు సాధికారత




**విశ్వంభర, హైదరాబాద్ :** గ్రామీణ మహిళల సాధికారత, స్థానిక వస్త్ర పరిశ్రమను బలోపేతం చేయడమే లక్ష్యంగా, తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం - యూఎస్ఏ మద్దతుతో, టీడీఎఫ్ ఇండియా - గ్లోబల్ ప్రగతి (ప్రగతి వెల్ఫేర్ సొసైటీ) సహకారంతో టీడీఎఫ్ వనిత చేయూత ప్రాజెక్టులో భాగంగా సిరిసిల్లలో గ్రామీణ మహిళలకు కుట్టు మిషన్లు, టైలరింగ్ నైపుణ్యాలతో సాధికారత కల్పించే కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమం రాజన్నసిరిసిల్లాలోని మహిళలకు టైలరింగ్ నైపుణ్యాలను అందించడం, కుట్టు మిషన్లను సమకూర్చడం ద్వారా ఆర్థిక స్వాతంత్రాన్ని ప్రోత్సహించడం, సిరిసిల్లా వస్త్ర పరిశ్రమ కార్మికులకు అండగా ఉండేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది. సాంప్రదాయకంగా బీడీ (పొగాకు) చుట్టడంపై ఆధారపడిన మహిళలను లక్ష్యంగా చేసుకుంది, ఇది క్యాన్సర్, థైరాయిడ్ లాంటి రుగ్మతలు, ఊబకాయం మరియు ఇతర వ్యాధుల వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంది. అదనంగా, ఈ మహిళల్లో చాలామంది వలసదారులు, సామాజికఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. నైపుణ్య అభివృద్ధి ద్వారా ప్రత్యామ్నాయ మార్గాన్ని అందించడం ద్వారా, టీడీఎఫ్ జీవన నాణ్యతను మెరుగుపరచడంతో పాటు స్థానిక వస్త్ర రంగపు రంగంలోని వనరుల అవసరాలను తీర్చడానికి కృషి చేస్తోంది.

కేంద్ర వస్త్ర మంత్రిత్వ శాఖ సమర్థ్ స్కీమ్ కింద, భారతదేశ వస్త్ర పరిశ్రమ కోసం నైపుణ్య కార్మిక శక్తిని సృష్టించడానికి రూపొందించిన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ద్వారా, టీడీఎఫ్ ఇండియా సిరిసిల్లలోని గ్రామీణ మహిళలకు టైలరింగ్ కోర్సులను నిర్వహిస్తోంది. సమర్థ్ స్కీమ్ డిమాండ్ ఆధారిత, ఉద్యోగ ఆధారిత శిక్షణపై దృష్టి సారిస్తున్నది. చేనేత, హస్తకళలు, పట్టు, జనపనార వంటి సాంప్రదాయ రంగాలకు మద్దతు ఇస్తూ ఉద్యోగ సృష్టిని ప్రోత్సహిస్తుంది. సిరిసిల్లలో జరిగిన ఒక కార్యక్రమంలో, రాజన్నసిరిసిల్లా జిల్లా కలెక్టర్ సందీప్ ఝా టైలరింగ్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఆయన మహిళలకు కుట్టు మిషన్లను కూడా పంపిణీ చేశారు. వారు స్వంత టైలరింగ్ వ్యాపారాలను ప్రారంభించేందుకు వీలు కల్పించారు. కార్యక్రమంలో టీడీఎఫ్ ఇండియా అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి నేతృత్వంలో కెకె మహేందర్ రెడ్డి, వాణి, వినిల్‌లు పాల్గొన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ), మండల రెవెన్యూ కార్యాలయం (ఎంఆర్ఓ), మహిళా స్వయం సహాయక బృందాల ప్రతినిధులు కూడా హాజరై, ఈ కార్యక్రమానికి మద్దతును తెలియజేశారు. టీడీఎఫ్ వనిత చేయూత ప్రాజెక్ట్ మహిళలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలను అందించడం ద్వారా సాధికారత కల్పించడమే కాకుండా, సిరిసిల్లలో వృద్ధి చెందుతున్న వస్త్ర పరిశ్రమలో నైపుణ్య కార్మిక శక్తి డిమాండ్, సరఫరా మధ్య అంతరాన్ని తగ్గిస్తుంది. బీడీ తయారీ వంటి ప్రమాదకరమైన వృత్తి నుండి నైపుణ్య టైలరింగ్‌కు మహిళలను మార్చడం ద్వారా, సిరిసిల్ల మహిళలకు ఆర్థిక వృద్ధి, ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రోత్సహిస్తుంది.




## ప్రభుత్వ విద్యారంగాన్నిస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**విశ్వంభర, మహబూబాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగాన్ని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని, ప్రభుత్వ విద్య రంగాన్ని బలోపేతం చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి మునగాల మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాగం లోకేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్ లు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ప్రభుత్వ రంగ విద్యాసంస్థల్లో నెలకొని ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యాసంస్థల బందుకు పిలుపునిచ్చాయి . ఈ బంద్ కార్యక్రమం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు విజయవంతంగా సంపూర్ణ మద్దతు ఇచ్చాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థలను రాష్ట్ర ప్రభుత్వం పెంచి పోషిస్తుందని, అందులో భాగంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలో పేద విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజుల దోపిడీ చేస్తున్నాయని వారు అన్నారు. ఫీజుల నియంత్రణ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పటికైనా ప్రైవేట్, విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్, MEO, DEO పోస్టులు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, సుమారు నాలుగు సంవత్సరాల కాలం నుండి పేద విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయకుండా తాత్సరం చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌళిక సదుపాయాలు కల్పించి, నిధులు ఇవ్వాలని, పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేయాలని, అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహలకు స్వంత భవనాలు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. గురుకులాల్లో అశాస్త్రీయంగా తీసుకు వచ్చిన సమయపాలనను మార్చాలి. సుదూర ప్రాంతాల నుండి వస్తున్న పేద విద్యార్థి, విద్యార్థినీలకు ఉచిత ఆర్టీసీ బస్సు పాస్ లు ఇవ్వాలని వారు అన్నారు. అదేవిధంగా తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఖాళీలుగా ఉన్న టీచర్ పోస్టులు, లెక్చరర్ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల నాటి కెసిఆర్ ప్రభుత్వానికి పట్టిన గతి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కూడా పడుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు నవీన్, విద్యాసాగర్, సంతోష్, వినోద్, క్రాంతి, ప్రేమ్, మనోజ్, పృధ్వి, చింటూ, భవాని, స్రవంతి, శ్రీదేవి, సందీప్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వానిది సవతి ప్రేమ



**విశ్వంభర, డిండి :** డిండి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ నేడు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాపిత పాఠశాలు జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం అయిందని కానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇప్పటికీ విద్యారంగంపై సవతి తల్లి ప్రేమను కనబరుస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నదని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ కుమార్ లు ఆరోపించారు బంద్ సందర్భంగా డిండి మండలంలో అన్ని గ్రామలలోనీ ప్రభుత్వ పాఠశాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థుల తరగతులను బహిష్కరించి నినాదాలు చేస్తూ బంద్ ను విజయవంతం చేయడం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏఐవైఎఫ్ డిండి మండల అధ్యక్షులు ఎలిమినేటి నరేష్,గోవర్ధన్,బన్నీ చరణ్,అరుణ్, రాజు, శ్వేతా, ఆదిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



**విశ్వంభర, వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం టేకుల సోమవారం గ్రామంలో పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి,జన్మదిన సందర్భంగా టేకుల సోమవారం సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి అరటిపండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది NSUI వలిగొండ మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి సోషల్ మీడియా కోఆర్డినేటర్ వేషాల భరత్. ఈ కార్యక్రమంలో NSUI అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లపల్లి వినయ్, జిల్లాల మల్లారెడ్డి, యాదయ్య, పాక వెంకటేష్, నరగోని మురళి, వంశరాజ్, ఉదయ్ కిరణ్, బాలకృష్ణ, గౌతమ్ ఉదయ్, సాయి చరణ్, దుర్గాప్రసాద్, పాల్గొన్నారు.

## ప్రోటోకాల్‌పై మాట్లాడే హక్కు లేదు

**విశ్వంభర, సిద్దిపేట :** ప్రోటోకాల్ గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు లేదని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో అత్తు ఇమామ్ మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రోటోకాల్ గురించి అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫొటో ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ మంజుల ఉండగా ఆమె భర్త రాజనర్సుకు ఏం పని అని నిలదీశారు. ఛైర్మన్ కుర్చీలో అనధికారికంగా రాజనర్సు ఎలా కూర్చుంటారన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యేలకు పట్టింపు లేదన్నారు. బీఆర్ఎస్‌కు స్థానిక సంస్థల ఎన్నికల భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. సమావేశంలో గ్యాదరి మధు, గయాజుద్దీన్, హర్షద్, సలీం, ఫయాజ్, మున్నా, ఫయాజ్ బబ్బు తదితరులు పాల్గొన్నారు.



## వైశ్య రాజకీయ రణభేరీ సభను విజయవంతం చేద్దాం

- ములకలపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అత్యం రాంబాబు



**విశ్వంభర, ములకలపల్లి :** ఆగస్టు 3న తేదీన హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరిగే వైశ్య రాజకీయ రణభేరి కార్యక్రమం ను విజయవంతం చేద్దామని ములకలపల్లి మండల ఆర్యవైశ్య సంఘం కమిటీ అధ్యక్షులు అత్యం రాంబాబు పిలుపునిచ్చారు. బుధవారము వైశ్య రాజకీయ రణభేరి పోస్టర్ ను వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డా.కాచం సత్యనారాయణ గుప్తా తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యుల వాటా ప్రకారం సీట్లు కేటాయించాలన్నారు. వైశ్య రాజకీయ రణభేరి సభకు భారీగా తరలి వెళ్లి వైశ్యుల ఐక్యతను చాటుదామన్నారు. ఈ కార్యక్రమంలో పద్దం బుజ్జి, బిక్కు మల్ల సుధాకర్, అద్దంకి రమేష్ ,పుల్లూరు వేణుగోపాల్, చిరు నోముల శ్రీనివాసరావు, కోడుమూరు నాగయ్య, పైడిమరి వెంకన్న గుప్త ,బచ్చు సతీష్ , బుక్క ఈశ్వరయ్య, కోడుమూరి దయాకర్, సాయి, కొత్త హరి, బిక్కు మల్ల నాగయ్య, గంగిశెట్టి కామేశ్వరరావు, కొదుమూరి రామకృష్ణ, చవ్వ ప్రసాద్,వందనపు సుబ్రహ్మణ్యం, భువనగిరి లక్ష్మణ్, బిక్కు మల్ల గణేష్, ఒబిలిశెట్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలి

- గోద శ్రీరాములు




**విశ్వంభర, వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, యానాల దామోదర్ రెడ్డి,ఈ సందర్భంగా సంయుక్తంగా మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా రాజ్యాంగం కల్పించిన రాష్ట్ర కేంద్ర సంబంధాలకు నిలువుగా ఉన్న సమైక్య వ్యవస్థ ఇచ్చిన దానికి మోడీ ప్రభుత్వం పూనుకున్నది. రాష్ట్ర జాబితాలోని అధికారాలైన విద్యుత్ విద్య వ్యవసాయం లాంటి అన్ని అంశాలను కేంద్రం లాగేసుకోవడంతో పాటు జీఎస్టీ లాంటి కేంద్రీకృత పన్ను విధానం ద్వారా రాష్ట్రాలను ఆర్థికంగా కూడా బలహీనపరుస్తుంది. ఎన్నికల కమిషన్, సిబిఐ, ఈడి, జ్యుడిషరీ ఐటి, జాతీయ దర్యాప్తు సంస్థలను ఏదేచ్ఛగా, విచ్చలవిడిగా ఉపయోగిస్తూ ఎన్నడు లేని విధంగా సమాఖ్య వ్యవస్థను ధ్వంసం చేస్తున్నది. ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటు ఫోరం చేస్తూ ప్రభుత్వ ఆస్తులను ఆదానీ అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేస్తున్నారు.

రాజ్యాంగంలో పొందుపరిచిన సౌరభత్వ విధ్వంసానికి మోడీ ప్రభుత్వం పాల్పడుతున్నది. అని అన్నారు

దేశంలో లాభాలతో నడిచే బ్యాంకులు,ఇన్సూరెన్స్ కంపెనీలు , ఉక్కు , బొగ్గు, రైల్వే, విమానయానం, ఆయిల్ కంపెనీలు ఆఖరికి రక్షణ రంగంతో సహా ఒక్కటేమిటి అన్ని రంగాలను ప్రైవేటీకరణ చేసేలా చట్టాలు చేయబడ్డాయని అన్నారు. జిల్లాలోని సాగునీటి కాలువలకి అన్నింటికీ సైడ్ వాల్స్ నిర్మించి చివరి ఆయకట్టు వరకే సాగునీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ఆసిఫ్ నహర్, భీమలింగం, ధర్మారెడ్డి కాల్వ, షెటర్స్ నిర్మించి తూములు ఏర్పాటు చేయాలి అన్నారు గంధ మల్ల రిజర్వాయర్ ను పూర్తి చేసి ఆలేరు నియోజకవర్గం మోత్కూర్ మండలం వరకు సాగునీరు అందించాలని అన్నారు మూసిని రిజర్వాయర్ చేసి కాలేశ్వరం ద్వారా నీటినందించాలని అన్నారు. బునాది గాని కాలువకు ప్రభుత్వం కేటాయించిన 280 కోట్లను నిధులు విడుదల చేసి వెంటనే టెండర్లు పిలిచి అడ్డ గూడూరు మండలం వరకు సాగునీరు అందించాలని అన్నారు. స్వామినాథన్, కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయాలి అని అన్నారు. జిల్లాలో నిరుద్యోగ సమస్య పోవాలంటే స్థానికంగా పరిశ్రమలను నెలకొల్పాలి భువనగిరిలో మెడికల్ కళాశాలను మంజూరు చేయాలి అన్నారు పైన తెలిపిన సమస్యల పైన ఈనెల 29న జరగబోయే జిల్లా 4 వ మహాసభలలో సుదీర్ఘంగా చర్చించి కార్యాచరణ రూపొందించి ప్రభుత్వంపై దీర్ఘకాలిక పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, మండల కార్యదర్శి సలిగంజి, వీరస్వామి, మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, పట్టణ కార్యదర్శి సల్వాద్రి రవీందర్, మచ్చ లక్ష్మీనారాయణ, ఎడవెల్లి వేమన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్




**విశ్వంభర, కేసముద్రం :** విద్యారంగ నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్ అన్నారు. బుధవారం కేసముద్రం మండలంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాల, కల్వల టీఎస్ పాఠశాలలను తరగతులు బహిష్కరించి బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న నేటికీ విద్యా శాఖ మంత్రిని కేటాయించకపోవడం అనేది చాలా బాధాకరమని, ఈ దేశానికి రేపటి భావి భారత పౌరులు విద్యార్థులే కాబట్టి వాళ్లకి కావాల్సినటువంటి మౌలిక సదుపాయాల్ని కల్పించాలన్న వారి సమస్యల పరిష్కారం కావాలన్నా విద్యాశాఖ మంత్రి అనే వాళ్ళు ఉండాలి కానీ మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి దగ్గరనే విద్యాశాఖ విద్యాశాఖను పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు పడుతున్న సమస్యలను పరిష్కరించకపోవడం చాలా విచారకరమని అన్నారు. నేడు రాష్ట్రంలో ప్రైవేట్ , కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, అదేవిధంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి ఎంఈఓ, డీఈవో, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయలేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూత బడిన ప్రతి ప్రభుత్వ పాఠశాలను ఓపెన్ చేయాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు, రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020ని రద్దుచేసి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నుండి తీర్మానం పంపాలని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్ జరగకుండా ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు పర్యవేక్షించాలని, పెండింగ్లో ఉన్నటువంటి మిస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ముదురకోల అనిల్, పవన్ కళ్యాణ్, తోట విగ్నేష్, నిరుటి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**విశ్వంభర, మహబూబ్‌నగర్ :** మహబూబ్‌నగర్ అర్బన్ మండలంలో మంగళవారం రూరల్ పీఎస్ పరిధిలోని రౌడీ షీటర్లు వడ్డె యాదగిరి, కోడిగంటి అరుణ్ కుమార్, గంగాపురం నర్సింహా (పల్లె నర్సిములు), కోడిగంటి యాదయ్య (యాదగిరి), మున్నూరు నర్సిములు (కోడిగంటి నర్సిములు), కెంద్యాల సందీప్ కుమార్, గొల్ల మల్లేష్, కోడిగంటి గంగాధర్ (గంగ), విరసనోళ్ల శ్రీకాంత్ గౌడ్ లను పొలిసు స్టేషనుకు పిలిపించి వారికి మహబూబ్ నగర్ రూరల్ ఎస్ఐ జి. విజయ కుమార్ రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్లలో ఎలాంటి సంఘ వేద్రోహ చేరియలకు పాల్పడకుండా, దాడులు గాని, గొడవలు గాని చేయవద్దని అల్లర్ల సృష్టించకుండా ఉండేటట్లు వారికీ పోలీస్ స్టేషన్ నందు కౌన్సిలింగ్ ఇచ్చారు. తదుపరి ముందస్తు చేరియ కొరకు వారిని మహబూబ్ నగర్ అర్బన్ ఎక్సిక్యూటీవ్ మేజిస్ట్రేట్ , తహసీల్దార్ ఎదుట హాజరు పరిచి వారి నుంచి అయిదు లక్షలకు ముందస్తు పూచికత్తుగా బాండ్స్ తీసుకున్నారు. పై సూచనలను ఉలంగిస్తే చట్టరీత్యా చెరియలు తీసుకుంటామని హెచ్చరించారు.

## దేవాలయం అభివృద్ధికి సహాయ సహకారం అందిస్తా

- చిలుక మధుర ఉపేందర్ రెడ్డి



**విశ్వంభర, సరూర్ నగర్ :** దేవాలయాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు.

సరూర్ నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శివ సూర్యనారాయణ దేవాలయం నిర్మాణానికి లక్ష రూపాయల విరాళాన్ని మధుర ఉపేందర్ రెడ్డి బుధవారం వాసవి కాలనీలోనే ఆయన నివాసంలో దేవాలయం నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణంతో ఆ ప్రాంతంలో ఆధ్యాత్మిక చింతన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు వక్కలంక శ్రీనివాస్, జగని రామూర్తి, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు, బ్యాగుల పంపిణీ

**విశ్వంభర, కొందుర్గు :** విద్యార్థులు బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని హిందూ సేవా సమితి ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు దన్మయి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ వెంకట రాధాకృష్ణ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం భీమారం గ్రామంలో హిందు సేవ సమితి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో చైర్మన్ వెంకట రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి నిర్మల, కోశాధికారి నాగశిరోమణి, సభ్యులు నిరంజన్ కుమార్, దుర్గా భవాని, గంగాధర్ లా చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాలశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోటు పుస్తకాలు అందజేశారు. అలాగే డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట రాధాకృష్ణ మాట్లాడుతూ హిందూ సేవా సమితి ఎడ్యుకేషనల్ సొసైటీ 2006లో స్థాపించబడిందని గత 20 సంవత్సరాలుగా ఎన్నో సామాజిక, సాంస్కృతిక, సంగీత, సాహిత్య సేవా విభాగాలలో ఎన్నొ కార్యక్రమాలు చేస్తూ సమాజ శ్రేయస్సులో తమ వంతు బాధ్యతను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల విషయంలో దూరం పాటించాలని, డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల గురించి హితవు పలికారు. యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. ఒక వ్యక్తి డ్రగ్స్ కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని, మత్తులో నిద్రిస్తాడని, క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన వెంటనే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం చైర్మన్ వెంకట రాధాకృష్ణతో పాటు సొసైటీ వాళ్లను ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీను నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, పాఠశాల చైర్మన్ జ్యోష్నా, శ్రీనివాస్, రాఘవేందర్ గౌడ్, లాలయ్య, యాదయ్య, నాగేష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

